క్లుప్తంగా

విద్యార్థులకు స్కాలర్‌షిప్పుల పంపిణీ



చిన్నారులకు స్కాలర్‌షిప్పులు అందిస్తున్న నానాజీ

బోట్‌క్లబ్: టౌన్‌హాల్‌లో పనిచేస్తున్న సిబ్బందికి చెందిన 30 మంది విద్యార్థులకు రూ.65 వేల స్కాలర్‌షిప్పులను, నోట్ పుస్తకాలను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా టౌన్‌హాల్ కమిటీ కార్యదర్శి పాబోలు చినపున్నయ్య మాట్లాడుతూ గాంధీ నడియాడిన ప్రాంతం ఈ టౌన్‌హాల్ స్థలమని గుర్తుచేసారు. విద్యాభివృద్ధికి ప్రోత్సాహం అందించాన్నదే తమ కమిటీ ప్రధానాశయమన్నారు . కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు నానాజీ, ఉపాధ్యక్షులు జీవై రఘునాథ్, కోశాధికారి ఎం.సూర్యనారాయణ రాజు, కమిటీ సభ్యులు నునర్ల సుబ్రహ్మణ్యం, బచ్చు శివప్రసాద్, ఎం.సత్యనారాయణ, నెక్కంటి శ్రీనివాస్, పి.రామచంద్రరాజు, పెద్దిరెడ్డి సతీష్ పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు బిల్లును వ్యతిరేకించాల్సిందే..



సమావేశంలో మాట్లాడుతున్న ఎండీ జవహర్ అలీ

బోట్‌క్లబ్: కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న వక్ఫ్ బోర్డ్ బిల్లును వ్యతిరేకించవలసిన అవసరం చాలా ఉందని న్యాయవాదులు ముస్లిం అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండీ జవహర్ అలీ స్పష్టం చేశారు. ఈ బిల్లు రావడం వల్ల జరిగే అనర్థాలను రాష్ట్రంలోని ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకుని వెళ్లేందుకు కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. గురువారం కాకినాడలోని మేవా ఫంక్షన్ హాల్లో ముస్లిం పెద్దలతో వక్ఫ్ బోర్డ్ నూతన బిల్లుపై చర్చించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఈ నూతన బిల్లు వల్ల కలిగే దుష్ప్రభావాలను ముస్లిం సమాజానికి తెలియజేసేందుకు అందరూ ఐక్యంగా ఓ కమిటీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆ కమిటీ ద్వారా ప్రజల్లోకి వెళ్లి, ఆ బిల్లు వల్ల దుష్పరిణామాలను ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు . త్వరలోనే కాకినాడ నగరంలో ముస్లింలతో భారీ బహిరంగ సదస్సు నిర్వహించాలని ఈ సమావేశంలో తీర్మానించారు. వివిధ మసీదు కమిటీల అధ్యక్షులు, మేవా కమిటీ సభ్యులు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు

కరప: నక్కా సూర్యనారాయణమూర్తి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎస్ఎంసీ చైర్మన్ దేవ దుర్గారావు పతాకావిష్కరణ చేశారు. ఈ ఏడాది టెన్త్‌లో తొలి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు సర్పంచ్ సాదే ఆశాజ్యోతి, డాక్టర్ బొండా సూర్యారావు, చప్పిడి వెంకటేశ్వరరావులు నగదు బహుమతులు అందజేశారు. గురజనాపల్లి హైస్కూలులో విద్యార్థులకు ఎస్ఎంసీ చైర్మన్ పి.నూకరాజు, హెచ్ఎం ఎ.సాయిమోహన్, సర్పంచ్ ఎ.శ్రీనివాసరావు, ఎంపీటీసీ వై.వీరవేణి, కె.పుష్పరాజ్ తదితరులు అందజేశారు.

మార్కెట్‌కు శ్రావణ శోభ

నేడు వరలక్ష్మీ వ్రతం



చామంతి పువ్వులు కొనుగోలు చేస్తున్న మహిళలు

బోట్‌క్లబ్/కాకినాడ సిటీ: మార్కెట్‌కి శ్రావణశోభ వచ్చింది. నగరంలో ఏ దుకాణం చూసిన మహిళల రద్దీ కనిపించింది. వరలక్ష్మి వ్రతానికి కావాల్సిన పూజా సామగ్రి, బంగారం వంటివి కొనుగోలు చేసేందుకు గురువారం దుకాణాలకు పోటెత్తారు. వారం రోజులుగా బంగారు, వస్త్ర దుకాణాలు, చిల్లర సరకుల వ్యాపారాలు కిటకిటలాడాయి. పెద్ద, చిన్న వస్త్ర వ్యాపారులు భారీ ఆఫర్లు ప్రకటించటంతో మహిళలు కొనుగోలుకు ఆసక్తి చూపారు. స్థానిక భానుగుడి, నాగమల్లి తోట జంక్షన్, అశోక్‌నగర్, గాంధీనగర్, రామారావుపేట, బాలాజీ చెరువు సెంటర్, పెద్ద మార్కెట్ బిజిబిజీగా మారాయి. రోడ్డు పక్కన దుకాణాలు వెలియడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. గతేడాదితో ఈసారి ధరలన్నీ ఆకాశనంటడంతో మహిళలు నిరాశ చెందారు. ఉన్నంతలోనే పూజా సామగ్రి కొనుగోలు చేశారు. బంగారం ధర పెద్ద తేడా లేదు. లక్ష్మీదేవి రూపం ఉన్న బంగారు కాసులు, చిన్న డాలర్లు, అమ్మవారి రూపాలను ఒక గ్రాము నుంచి విక్రయాలకు సిద్ధం చేశారు. వెండివి కూడా అందుబాటులో ఉంచారు. వీటిని రూ.2 వేల నుంచి రూ.7 వేల వరకు విక్రయిస్తున్నారు. చామంతి ధరలకు రెక్కలొచ్చాయి. ప్రస్తుతం కేజీ రూ.400 పలికాయి. అరటి, బత్తాయి, మొక్కజొన్న వంటివి గతేడాదితో చూస్తూ సగానికి పైగా రేట్లు పెరిగాయి. కొన్ని ఫలాలు రెట్టింపు ధరకు విక్రయిస్తున్నారు. కాగా శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని స్థానిక సూర్యారావుపేటలోని బాలాత్రిపుర సుందరి అమ్మవారు బంగారం చీరలో దర్శనమిస్తారని ఈఓ చింతపల్లి విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు.



ఎన్‌జీవో కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న అధ్యక్షుడు రామమోహన్



జమా మసీదు వద్ద జెండా వందనం చేస్తున్న ముస్లిం ప్రతినిధులు



తూరంగి అల్లూరి సీతారామరాజు కాలనీలో పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న నాయకులు



కాకినాడ రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం సమర్పిస్తున్న ఎంపీపీ బందిలి వీరీష

మువ్వన్నెల రెపరెపలు

- ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకావిష్కరణలు
- కలెక్టరేట్‌లో వంద అడుగుల జెండా ఎగురవేసిన కలెక్టర్

కాకినాడ సిటీ: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో వంద అడుగుల జాతీయ జెండాను కలెక్టర్ ఎస్ షణ్మోహన్ ఎగురవేసి జిల్లా ప్రజలకు 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టరేట్‌లోని గాంధీ విగ్రహానికి కలెక్టర్ షణ్మోహన్, డీఆర్వో తిప్పేనాయక్ నివాళులర్పించారు. కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన అమర వీరుల త్యాగాలు మరువలేనివన్నారు. జాతీయ సమైక్యత, సమగ్రత కోసం అందరూ కృషి చేయాలన్నారు. త్రివర్ణ పతాకం ప్రతి ఇంటిపై ఎగురవేసి, స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటాలన్నారు. ఇదే విధంగా జెడ్పీ కార్యాలయంలో చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు జెండా వందనం చేసి జెడ్పీ ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీ సీఈవో శ్రీరామచంద్రమూర్తి, సీపీవో త్రినాథ్, పౌర సరఫరాల డీఎం ఎం బాలసరస్వతి, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ శ్రీనివాసరావు, డీఎస్‌వో బీవీఎస్ ప్రసాద్, వికాస పీడీ కె లచ్చారావు పాల్గొన్నారు, అదే విధంగా ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ఇట్ల కిశోర్, డీఆర్‌డీఏ కార్యాలయంలో పీడీ కె శ్రీరమణి, ఐసీడీఎస్ జిల్లా ప్రాజెక్టు కార్యాలయంలో పీడీ కె.ప్రవీణ నిర్వహించారు.

ఏపీ ఎన్‌జీవో ఆధ్వర్యంలో..

జిల్లా ఎన్‌జీవో కార్యాలయంలో సంఘ జిల్లా అధ్యక్షులు గుద్దటి రామమోహన్‌రావు జాతీయ జెండాను ఎగురవేశారు. సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

సుందరయ్య భవన్‌లో..

స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని కొనసాగించాలని కోరుతూ సీఐటీయూ నాయకులు పిలుపునిచ్చారు. కచేరిపేటలోని జిల్లా భవనంలో బుధవారం అర్ధరాత్రి నుంచి సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. అంగన్‌వాడీ, ఆశా ఉద్యోగులు ప్రదర్శించిన కళారూపాలు ఆకట్టుకున్నాయి. బుర్రకథ రూపంలో కార్మికుల సమస్యలను వివరించారు. చెమట చుక్క, ఎక్కడమ్మ నువ్వు లేనిది, అమ్మ పాటలను, విప్లవ గీతాలను ఆలపించారు. సీఐటీయూ జాతీయ ఉపాధ్యక్షురాలు జి బేబీరాణి జెండాను ఆవిష్కరించారు. నాయకులు దువ్వా శేషబాబ్జీ, చెక్కల రాజ్‌కుమార్, పలివెల వీరబాబు, మలకా వెంకటరమణ, బలరామకృష్ణ, చంద్రమళ్ల పద్మ, ఎరుబండి చంద్రవతి, నాగలక్ష్మి, భారతి తదితరులు పాల్గొన్నారు.

జామియా మసీదు వద్ద..

కాకినాడ నగరంలోని మెయిన్‌రోడ్డులో ఉన్న జామియా మసీదు వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మసీదు అధ్యక్షులు ఎస్ యజాజుద్దీన్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. న్యాయవాది ఎస్‌కే మొహిద్దీన్, ఎండీ జవహర్ అలీ, జీలాని షాకత్ మున్నా రహీం, ఇమామ్ అబ్దుల్ రజ్జాక్ రిజ్వీ గౌస్ నగరంలోని పలు మసీదుల కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు. తూరంగి అల్లూరి సీతారామరాజు ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల వద్ద స్థానిక నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు.

కాకినాడ క్రైం: రంగరాయ వైద్య కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.విష్ణువర్ధన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ విక్రాంత్ పాటిల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

అంబరాన్నంటిన సంబరాలు

కాకినాడ రూరల్: దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రమణయ్యపేట వైద్యనగర్‌లో జరిగిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు జాతీయ జెండా ఆవిష్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు కురసాల సత్యనారాయణ తదితరులు జెండా వందనం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బందిలి వీరీష జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎంపీడీఓ రమేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎస్.సత్యనారాయణ, కౌడా కార్యాలయంలో జరిగిన వేడుకల్లో వైస్ చైర్మన్ కృష్ణమూర్తి, ఏపీఐఐసీ కాలనీలో జోనల్ మేనేజర్ రమణమూర్తి తదితరులు జెండా వందనం చేశారు. తిమ్మాపురంలో పంచాయతీ, అచ్చంపేట జంక్షన్ వద్ద జరిగిన వేడుకల్లో సర్పంచ్ బెజవాడ సత్యనారాయణ జెండా వందనం చేశారు. ఆటో యూనియన్ అధ్యక్షుడు ఎలుగంటి రాజా తదితరులు పాల్గొన్నారు. ఉమా మనోవికాస కేంద్రంలో జరిగిన వేడుకల్లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు పెద్దిరెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో అడబాల రత్నప్రసాద్, చింతపల్లి సుబ్బారావు, ప్రసాద్, బాపిరాజు తదితరులు జెండా వందనం చేశారు. అచ్చంపేట జంక్షన్ వద్ద నన్నయ ఎంఎస్ఎన్ పీజీ సెంటరులో ప్రిన్సిపాల్ ప్రశాంతశ్రీ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

కరప: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మండలంలోని అన్ని పంచాయతీ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంక్‌ల వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించారు. తొలుత మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల పోరాటంతో సిద్ధించిన స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలని, వారిని ఆదర్శంగా తీసుకుని దేశప్రగతికి పాటుపడాలన్నారు. మండల ప్రజాపరిషత్, మండల విద్యా వనరుల కేంద్ర కార్యాలయాల్లో ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పిండి వెంకటగోపాలకృష్ణ, పోలీసు స్టేషన్‌లో ఏఎస్సై జి.ప్రసన్నకుమార్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. కరప, వేళంగి పీహెచ్‌సీల్లో డాక్టర్ ఆర్.శ్రీనివాస్‌నాయక్, డాక్టర్ ఎంకే సౌజన్య జాతీయ పతాకాలను ఎగురవేశారు. నడకుదురులోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో కరప సబ్ డివిజన్ ఏడీఏ కె.బాబూరావు మువ్వెన్నెల జెండాను ఆవిష్కరించారు. పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు సాదే ఆశాజ్యోతి, అడబాల సత్య, చింతా నాగలక్ష్మి, రెడ్డిపల్లి వెంకటమాధవి, కొత్త నాగలక్ష్మి, పలివెల నాగేశ్వరరావు, సవిలే నీలిమ, నున్న సుజాత, మార్నెళ్ల శ్రీనివాస్, వెలుటుబంటి సీతారామరాఘవ, బిరుదా సరస్వతి, గోపి సత్యవేణి, వాసంశెట్టి శ్రీనుబాబు, నాగిరెడ్డి ఏసుబాబు, నక్కా బాబులు, బొమ్మిడి నయోమి, అనసూరి శ్రీనివాస్, దేగల లలితకుమారి, వాసంశెట్టి రామారావు, కె.రమాదేవి జాతీయ జెండాలను ఎగురవేశారు. జి.భావారంలో మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు రొక్కాల గణేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, స్వీట్లు పంచారు. పెద్దాపుర్పాడు పాఠశాలలో నేవీ విభాగ ఎన్‌సీసీ కేడెట్లు నిర్వహించిన కవాతు, విన్యాసాలు అలరించాయి. ప్రభుత్వపాఠశాలల్లో ఎస్ఎంసీ చైర్మన్లు మువ్వెన్నెల జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ వెంకటగోపాలకృష్ణ వీఆర్వోలు, కార్యాలయ సిబ్బందితో కల్సి జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. ఆయా వేడుకల్లో ఎంఈఓలు కె.బుల్లికృష్ణవేణి, పి.సత్యనారాయణ, ఈఓపీఆర్డీ బీవీ సత్యనారాయణ, ఏఓ గుత్తుల భీమశంకరరావు, ఉపాధి పథకం ఏపీఓ జీవీ రమణకుమార్, గ్రామ కార్యదర్శులు, వీఆర్వోలు సీఆర్పీలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. కరప పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికుల సేవలకు గుర్తింపుగా సర్పంచ్ సాదే ఆశాజ్యోతి, ఉప సర్పంచ్ భోగిరెడ్డి సూర్యనారాయణ, కార్యదర్శి వి.సునీల్‌కుమార్, వైఎస్సార్ సీపీ నాయకుడు సాదే లోహిదాస్, వార్డు సభ్యులతో కలిసి ఘనంగా సత్కరించారు.



కలెక్టరేట్‌లో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ షణ్మోహన్



నడకుదురు వ్యవసాయ శాఖ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఏడీఏ బాబూరావు



కరప మండల పరిషత్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఎంపీపీ శ్రీలక్ష్మి



కరప తహసీల్దార్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న తహసీల్దార్ వెంకట గోపాలకృష్ణ



కరప పంచాయతీ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులను సత్కరించిన సర్పంచ్, పాలకవర్గ సభ్యులు



అచ్చంపేట జంక్షన్ వద్ద నన్నయ ఎంఎస్ఎన్ పీజీ సెంటరులో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ ప్రశాంతశ్రీ



కరప పోలీసుస్టేషన్‌లో జెండా వందనంలో పాల్గొన్న ఏఎస్సై, సిబ్బంది



వేళంగి పీహెచ్‌సీలో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న డాక్టర్ సౌజన్య



కాకినాడ రమణయ్యపేటలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న మాజీ మంత్రి కురసాల కన్నబాబు తదితరులు



అచ్చంపేట జంక్షన్ వద్ద ఆటో కార్మికుల ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకలు

వాడవాడలా ఎగిరిన త్రివర్ణ పతాకం



వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న పార్టీ శ్రేణులు



మాజీ సైనికోద్యోగులను సత్కరిస్తున్న జేఎన్‌టీయూకే ఇన్‌చార్జి వీసీ మురళీకృష్ణ



భారీ జాతీయ జెండా ర్యాలీలో పాల్గొన్న కార్పొరేషన్ కమిషనర్ భావన



విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు పంపిణీ చేస్తున్న దేవదాయ శాఖ డీసీ విజయరాజు

బోట్‌క్లబ్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక జిల్లా పంచాయతీ కార్యాలయంలో జిల్లా పంచాయతీ అధికారి భారతీసౌజన్య జాతీయ జెండా ఆవిష్కరించారు. జిల్లా సహకార శాఖ కార్యాలయంలో కాకినాడ డివిజినల్ కో–ఆపరేటివ్ అధికారి బీవీఎన్ దుర్గాప్రసాద్, నగరపాలక సంస్థ కార్యాలయంలో, వివేకానంద పార్కులో కమిషనర్ భావన పతాకావిష్కరణలు చేశారు. వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు కమిషనర్ ప్రశంసాపత్రాలు అందించారు. ఎస్ఈ సత్యకుమారి, కార్యదర్శి ఎం ఏసుబాబు పాల్గొన్నారు. భారీ జాతీయ జెండాతో నగర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. స్థానిక సానా సతీష్‌బాబు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించగా, తలాటం హరీష్, అరెగెల బున్ని, వెన్నపు చక్రధర్, కె సత్తిబాబు, ముమ్మిడి వెంకటేష్ పాల్గొన్నారు. స్థానిక సాలిపేట మున్సిపల్ స్కూల్‌లో జరిగిన వేడుకల్లో దేవదాయ శాఖ డీసీ విజయరాజు పాల్గొన్నారు. విడోస్ హోమ్ సంస్థ ద్వారా విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు పంపిణీ చేశారు.

కాకినాడ సిటీ: రామారావుపేటలోని జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో డీడీ డి.నాగార్జున జాతీయ జెండాను ఎగురవేశారు. డివిజనల్ పీఆర్వో పి రవి, ఏఈఈ సి.బాబూరావు, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ కార్యాలయంలో..:

స్వాతంత్ర్య వేడుకలను వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ నగర అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కౌడా మాజీ చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, పెద్ద సంఖ్యలో మాజీ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు. పార్టీ కార్యాలయంలో పతాకావిష్కరణ చేసి, స్వీట్లు పంచారు.

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని జేఎన్‌టీయూకే ఇన్‌చార్జ్ వీసీ డాక్టర్ మురళీకృష్ణ అన్నారు. జేఎన్‌టీయూకేలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇన్‌చార్జ్ వీసీ మురళీకృష్ణ మాట్లాడుతూ చదువే దైవంగా భావించి విద్యార్థులు చదువుకోవాలన్నారు. దురలవాట్లకు యువత దూరంగా ఉండాలన్నారు. అనంతరం మాజీ సైనికోద్యోగులను సత్కరించారు. రెక్టార్ కేవీ రమణ, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ రవీంద్ర, ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్ శ్యామ్‌కుమార్ పాల్గొన్నారు. డెయిరీ ఫారం సెంటర్ ఏఎంజీ పాఠశాలలో సంజయ్‌నగర్ పీహెచ్‌సీ డాక్టర్ ఎస్‌కే అఫ్రోజ్ జెండా వందనం చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. వీఎస్ఎల్ కళాశాల, వీఎస్‌లక్ష్మీ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో జరిగిన వేడుకల్లో ప్రముఖ వైద్య నిపుణులు వి.కల్యాణ్ సీతారామ్. ప్రిన్సిపాల్ వి.సంధ్య పాల్గొన్నారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

వికసిత్ భారత్ లక్ష్యంగా పనిచేయాలి

పతాకావిష్కరణ చేసిన జిల్లా ఎస్పీ కమాండెంట్ విక్రాంత్ పాటిల్

కాకినాడ రూరల్: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కాకినాడ జిల్లా మూడో బెటాలియన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ, ఏపీఎస్పీ మూడో బెటాలియన్ కమాండెంట్ విక్రాంత్‌పాటిల్ హాజరై, జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశం వందల ఏళ్ల బానిసత్వం నుంచి విడుదలైన గుర్తుగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొంటున్నామన్నారు. స్వాతంత్ర్య సాధనకు ఎందరో మహనీయులు, ధీరవనితలు, ప్రజలు ప్రాణత్యాగం చేశారన్నారు. విద్యార్థులు వారి త్యాగాన్ని స్మరించుకోవాలన్నారు. 2047లో జరిగే వందేళ్ల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నాటికి ప్రతిఒక్కరు వికసిత్ భారత్ లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. బెటాలియన్ మినిస్టీరియల్ సిబ్బంది, యూనిట్ హాస్పటల్ సిబ్బంది, రిటైర్డ్ పోలీస్ అధికారులు కె.రవిశంకరరావు, కె.శ్రీనివాసరావు, ఎన్.గణేస్, ఎ.సతీష్, వి.రాము తదితరులు, స్కూల్ బ్యాండ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీఎస్పీ స్కూల్‌లో..

అనంతరం ఏపీఎస్పీ స్కూల్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో అడిషనల్ ఎస్పీ పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ సందేశాన్ని విద్యార్థినీ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు తెలియజేశారు. విద్యార్థులు జాతీయ పతాకంలో ఉన్న మూడు రంగులు, దర్మ చక్రాన్ని మాత్రమే కాకుండా, స్వాతంత్ర్య సంపాదనలో తమ ప్రాణాలనే త్యాగం చేసిన సమరయోధులను స్మరించుకోవాలన్నారు. అనంతరం రాష్ట్రస్థాయి పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వీవీవీ సత్యనారాయణ, అసిస్టెంట్ కమాండెంట్, స్కూల్ డైరెక్టర్ వై.సురేస్‌బాబు, సెక్రటరీ సీహెచ్ రామకృష్ణారావు, కో–ఆర్డినేటర్ డాక్టర్ పి.విలియమ్ బెనర్జీ, ప్రిన్సిపాల్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ జెండాను ఎగురవేస్తున్న జిల్లా ఎస్పీ, ఏపీఎస్పీ మూడో బెటాలియన్ కమాండెంట్ విక్రాంత్ పాటిల్



తిమ్మాపురం పంచాయతీ వద్ద పారిశుధ్య కార్మికుల కాళ్లు కడుగుతున్న సర్పంచ్ బెజవాడ సత్యనారాయణ

పారిశుధ్య కార్మికులకు పాదాభివందనం

స్వాతంత్ర్య దినోత్సవం రోజున సర్పంచ్ బెజవాడ సత్కారం

కాకినాడ రూరల్: ఆయనో పట్టభద్రుడు. ఉన్నత విద్యను అభ్యసించి గ్రామంపై అభిమానంతో రాజకీయంలోకి వచ్చి.. దాదాపు రెండు దశాబ్దాలుగా ప్రజలకు సేవలందిస్తున్నారు ఆయనే వైఎస్సార్ సీపీ నేత, తిమ్మాపురం సర్పంచ్ బెజవాడ సత్యనారాయణ. గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే తపనతో, అందుకు నిరంతరం శ్రమించే పారిశుధ్య కార్మికులను దైవంగా భావించారు. దేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద సుమారు 30 మంది పారిశుధ్య కార్మికుల కాళ్లను కడిగి, పాదాభివందనం చేశారు. అనంతరం పూలమాలలు వేసి సత్కరించారు. పాదాభివందనం చేసి సత్కరించిన సర్పంచ్ సత్యనారాయణ తమకు దేవుడితో సమానమని ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు ఆనందం వ్యక్తం చేశారు. నిజంగా తమకు స్వాతంత్ర్యం వచ్చినట్టు ఉందదని వ్యాఖ్యానించారు.

ఉద్యోగులకు ఉత్తమ సేవా పురస్కారాలు





డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నుంచి అవార్డు తీసుకుంటున్న జూనియర్ అసిస్టెంట్ సురేష్, ఏఈఈ(ఆపరేషన్స్) గౌతు రాజు



ఎస్ఈ తిలక్‌కుమార్ నుంచి అవార్డు తీసుకుంటున్న అసిస్టెంట్ లైన్‌మన్ శ్రీనివాస్

కరప: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పలువురు ఉద్యోగులు ఉత్తమ పురస్కారాలు అందుకున్నారు. కరప మండల ప్రజాపరిషత్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ టి.సురేష్, కాకినాడ డివిజన్‌లో కరప విద్యుత్ సబ్‌స్టేషన్‌లో అసిస్టెంట్ లైన్‌మన్ గుత్తుల శ్రీనివాస్‌కు ఉత్తమ సేవా పురస్కారాలు లభించాయి. గురువారం కాకినాడ పెరేడ్ గ్రౌండ్‌లో జరిగిన వేడుకల్లో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, కలెక్టర్ షాన్‌మోహన్ చేతులమీదుగా సురేష్ అవార్డు అందుకున్నారు. రాజమహేంద్రవరంలోని ఏపీఈపీడీసీఎల్ కార్యాలయంలో ఎస్ఈ కె.తిలక్‌కుమార్ నుంచి శ్రీనివాస్ అవార్డు తీసుకున్నారు.

కాకినాడ రూరల్: స్వాతంత్ర్య వేడుకల్లో డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కల్యాణ్, కలెక్టర్ షాన్‌మోహన్ నుంచి ఏపీఈపీడీసీఎల్ కాకినాడ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్(ఆపరేషన్స్) గౌతు రాజు ఉత్తమ ప్రతిభా పురస్కారాన్ని అందుకున్నారు. మెరుగైన సేవలు అందించినందుకు ఈ పురస్కారం లభించింది.